# మాత శిశు సంరక్షణకు పెద్ద పీట

- మరో విప్లవాత్మకమైన పథకానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం
- కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి
- మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ
- గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసిన చైర్పర్సన్
- ఏఎన్ఎంలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక చీరల అందజేత



**శామ్, డిసెంబర్21(కెరటం ప్రతినిధి)**

మాత శిశు సంరక్షణకు పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టినారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశం మేరకు ఈ రోజునుండి తొమ్మిది జిల్లాల్లో కిట్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి న్యూట్రిషన్ కిట్లను పలు వార్డ్లలో పంపిణీ చేశారు. ఆ వార్డ్లలోని గర్భిణీ స్త్రీలకు అవార్డు కౌన్సిలర్లు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఏఎన్ఎంలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక చీరలను పంపిణీ చేసిన సీతాలక్ష్మి. తదనంతరం కాపు సీతాలక్ష్మీ మాట్లాడుతూ రక్తహీనత (ఎనిమీయ) గర్భిణులకు ప్రసవాలు సంక్లిష్టంగా మారుతున్నాయి. ఎనిమియా నివారించడం వల్ల మాతా మరణాలు గణనీయంగా తగ్గించ వచ్చు అని అధ్యయనాలు స్పష్టం చేస్తుంది అని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా కేసీఆర్ కిట్లు పథకాన్ని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. గర్భిణీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటూ అనేక చర్యలు కారణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు గణ నీయంగా పెరిగాయి అని తెలిపారు. ఏఎన్ఎంలకు ప్రభుత్వం ప్రత్యేకంగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమానియాల్ మరియు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోలాపూరి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి, పల్లపు లక్ష్మణ్, సత్యభామ, పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్, వనచర్ల విమల , సహారా భేగం, అఫ్జలున్నిసా బేగం, సత్య నారాయణ చారి, మాదా సత్యవతి, కళ్యాణి,నళిని జయంతి, పిఎస్టీ సూపర్వైజర్ లక్ష్మి మరియు సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు గర్భిణీస్త్రీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



